

www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily ఆదివారం, నవంబర్ 22, 2026



ఉదయ్.. పేదల మదిలో

బడా బాయ్

సామాజిక దృక్పథం .. సమస్యల పట్ల స్పందించే గుణం..పోరాడే స్వభావం

- జర్నలిజం.. వ్యాపారం... రాజకీయం
- బహుముఖ పాత్రాభినయం
- ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీలేని పయనం
- అన్యాయాలపై పోరాడే నైజం.. నరనరానా సేవా భావం
- సంపాదనలో కొంత భాగం సామాజిక సేవ కోసం
- తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం
- జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం
- క్రీడాభివృద్ధికి ప్రోత్సాహం
- బ్యాలెట్ ఫోరులో తాను సైతం

ప్రజల మనిషిగా "ఇమంది ఉదయ్" జీవన ప్రస్థానం

సామాజిక దృక్పథం.. దేన్నైనా.. సాధించాలనే నైజం... ప్రజా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే "సేవా భావం "... పాత్రికేయునిగా వ్యాపారవేత్తగా రాజకీయ నేతగా బహుముఖ పాత్రను పోషిస్తున్న అరుదైన వ్యక్తిగా... జనం మధ్యలో చెరగని ముద్ర వేసుకున్న ఇమంది ఉదయ్ కుమార్ పై భద్రాద్రి న్యూస్ ప్రత్యేక కథనం.. పత్రికా రంగంలో సుదీర్ఘమైన అనుభవం ఉన్న ఉదయ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పల్లెల్లో పయనిస్తున్న సందర్భంగా ప్రజాసేవపై దృష్టి పెట్టారు. ఓవైపు పాత్రికేయుగా తన వంతు బాధ్యతాయుతమైన పాత్రను పోషిస్తూనే మరోవైపు సేవా కార్యక్రమాలను చేస్తూ పోతూ ప్రజల మది లో ఓ ప్రత్యేక మైన స్థానాన్ని పొందిన ఆయన రాజకీయ నాయకునిగా కూడా ఒక అరుదైన పాత్రను పోషిస్తున్నారు. అలాంటి ఆయన జీవన పయ నంపై పూర్తి వివరాలతో..

– భద్రాద్రి న్యూస్, స్పెషల్ ఫోకస్









లోపలి పేజీల్లో ప్రత్యేక కథనాలు









నాడు తెలంగాణ కోసం.. నేడు అమరవీరుల గౌరవం కోసం!

ఉద్యమకారుల గుర్తింపు కోసం అలుపెరగని పోరాటం!

- 2005 నుంచే మలిదశ ఉద్యమంలో భాగస్వామ్యం..
- ఉద్యమకారులకు అండగా సేవలు
- సకల జనుల సమ్మెలో కుటుంబంతో కలిసి భిక్షాటన
- టీఎన్జీవోలకు రూ. 16 వేల విరాళం
- డిసెంబర్ 3ను తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినంగా ప్రకటించాలని 2015లో సాధన కమిటీ ఏర్పాటు
- 1200 మంది అమరవీరులకు భద్రాచలం గోదావరి పుష్కరాల్లో పిండప్రదానం..
- ఉద్యమానికి ప్రత్యేక గుర్తింపు కోసం నిరంతర ప్రయత్నం
- ఉద్యమ బాటలో.. అమరవీరుల గౌరవం కోసం మరో పోరాటం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తూ, ఉద్యమకారులకు అండగా నిలిచి, తెలంగాణ అమరవీరుల త్యాగాలకు ప్రత్యేక గుర్తింపు రావాలనే లక్ష్యంతో నేటికీ నిరంతర ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తి ఇమంది ఉదయ్ కుమార్. 2005 నుంచే తెలంగాణ ఉద్యమ " కార్యక్రమాల్లో భాగస్వామిగా కొనసాగుతూ, ప్రత్యక్షంగా ఉద్యమాల్లో పాల్గొనడంతో పాటు తన వృత్తి ద్వారా, తన కుటుంబంతో కలిసి సేవా కార్యక్రమాల ద్వారా ఉద్యమకారులకు బాసటగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ప్రత్యేక సంస్మరణ దినోత్సవం ఉండాలనే ఆలోచనతో 2015లో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సాధన కమిటీని ఏర్పాటు చేసి, డిసెంబర్ 3ను అమరవీరుల దినంగా ప్రకటించాలని ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.





భద్రాద్రి న్యూస్ | ప్రత్యేక వ్యక్తిత్వ కథనం







2005 నుంచే తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం..

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 2005 నుంచి ఎవరు ఏ కార్యక్రమం చేపట్టినా అందులో తన వంతు పాత్ర పోషిస్తూ వచ్చానని ఇమంది ఉదయ్ కుమార్ తెలిపారు. 2009లో శ్రీకాంతాచారి ఆత్మబలిదానం అనంతరం మలిదశ ఉద్యమం తీవ్ర మలుపు తిరిగిందని, ఆ సమయంలో తెలంగాణ కోసం నిరంతరం పోరాటాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించిన ఉద్యమకారులకు తన వ్యాపారానికి సంబంధించిన ఫ్లెక్సీలు, ప్రచార సామగ్రి అందిస్తూ సహకరించినట్లు వివరించారు.

సకల జనుల సమ్మెలో ఉద్యమకారులకు బాసట..

తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన ప్రముఖ సినీ నటులపై ఉద్యమకారులు నిరసన కార్యక్రమాలు చేపట్టిన సందర్భాల్లో, కొత్తగూడెంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. సకల జనుల సమ్మె సమయంలో ఉద్యోగులు, కార్మికులు జీతభత్యాలు కోల్పోతామనే ఆందోళన మధ్య రాష్ట్ర సాధన కోసం పోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు.

భద్రాచలం గోదావరి పుష్కరాల్లో 1200 మంది అమరవీరులకు పిండప్రదానం..

2015లో భద్రాచలం గోదావరి పుష్కరాల సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి, అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపుగా నిలిచిన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, ఆయన కుటుంబ సభ్యులు, సోదరుడు రవీంద్రాచారి తదితరులను, వారి బంధువులను ప్రత్యేక బస్సు ద్వారా భద్రాచలం తీసుకొచ్చి 1200 మంది తెలంగాణ అమరవీరుల ఆత్మశాంతి కోసం పిండప్రదాన కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు.

2016 కృష్ణా పుష్కరాల్లోనూ అమరవీరుల సంస్మరణ..

2016లో కృష్ణా పుష్కరాల సందర్భంగా హుజూర్‌నగర్, మఠంపల్లి ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా పాల్గొనే అవకాశం లభించిందని ఉదయ్ కుమార్ తెలిపారు. శ్రీకాంతాచారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమాల్లో పాల్గొని, అమరవీరుల సంస్మరణలో భాగంగా పిండప్రదాన కార్యక్రమాలు నిర్వహించడం తన జీవితంలో మరచిపోలేని అనుభవమని పేర్కొన్నారు.

అమరవీరుల గౌరవం కోసం నేటికీ ప్రయత్నాలు..

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ప్రత్యేక గుర్తింపు రావాలని, వారి త్యాగాలను భావితరాలకు తెలియజేసేలా ప్రత్యేక సంస్మరణ దినోత్సవం ప్రకటించాలనే లక్ష్యంతో నేటికీ వినతిపత్రాలు, విజ్ఞప్తులు, వివిధ కార్యక్రమాల ద్వారా ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, వారి కుటుంబాలకు గౌరవం కల్పించడం సమాజ బాధ్యతగా భావిస్తూ తన పోరాటాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు, గిరిజనుల సమస్యల పరిష్కారం, రక్తవర్గ నిర్ధారణ శిబిరాలు, తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం, అమరవీరుల గౌరవం కోసం పోరాటం.. ఇలా విభిన్న రంగాల్లో తన వంతు కృషిని కొనసాగిస్తున్న ఇమంది ఉదయ్ కుమార్ ప్రయాణం సామాజిక బాధ్యత, ఉద్యమ స్ఫూర్తి, మానవతా విలువల సమ్మేళనంగా నిలుస్తోంది.



వార్తల కోసం వెళ్లి..

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సేవామూర్తి!

గరిమెళ్లపాడు గ్రామాన్ని దత్తత తీసుకొని గిరిజనుల సమస్యల పరిష్కారానికి పోరాటం

సుమారు రూ.10 కోట్ల విలువైన స్థలంలో 70 మందికి 120 గజాల చొప్పున ఇంటి స్థలాల కల్పనకు కృషి

జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, ఆ సమస్యల పరిష్కారం కోసం స్వయంగా ముందడుగు వేసి ప్రజలకు అండగా నిలవడం అరుదైన విషయం. వార్తా సేకరణ కోసం వెళ్లిన ఓ గ్రామం ప్రజల బాధలు తన బాధలుగా భావించి, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ఉద్యమించిన వ్యక్తి ఇమంది ఉదయ్ కుమార్. గరిమెళ్లపాడు గ్రామ గిరిజనుల కష్టాలను చూసి చలించిన ఆయన, వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరి తలుపు తట్టారు. చివరకు సుమారు 70 మంది గిరిజన కుటుంబాలకు నివాస స్థలాలు సమకూరేలా చేసిన కృషి ఆయన సేవా ప్రస్థానంలో ఓ మైలురాయిగా నిలిచింది.





అధికారుల నుంచి గవర్నర్ వరకు సమస్యను తీసుకెళ్లి..

గ్రామస్తుల సమస్యలను పరిష్కరించేందుకు తొలుత ఐటీడీఏ అధికారులను సంప్రదించి, ఆ తర్వాత ఎంఆర్ఓ, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. గిరిజన కుటుంబాలకు న్యాయం జరగాలనే పట్టుదలతో అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వరకు గ్రామస్తులను తీసుకెళ్లి వారి సమస్యలను వివరించి పరిష్కారం కోరినట్లు తెలిపారు. అక్కడి నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు రావడంతో సమస్య పరిష్కార దిశగా అడుగులు పడినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు నిరంతరం అధికారులను సంప్రదిస్తూ, వినతులు అందిస్తూ తన ప్రయత్నాలను కొనసాగించినట్లు వివరించారు.



ప్రత్యేక వ్యక్తిత్వ కథనం | భద్రాద్రి న్యూస్

తన చిన్నతనంలో పర్యటనకు వెళ్లిన గరిమెళ్లపాడు గ్రామానికి, కొంతకాలం తర్వాత జర్నలిస్టుగా వార్తా సేకరణ నిమిత్తం వెళ్లినప్పుడు అక్కడి పరిస్థితులు చూసి తీవ్ర ఆవేదనకు గురైనట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. ఒకప్పుడు నివాసాలు, తోటలతో కళకళలాడిన ప్రాంతం నిర్జనంగా, పాడుబడిన పరిస్థితుల్లో కనిపించడంతో అక్కడి గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నానన్నారు. గ్రామానికి ఒకవైపు సింగరేణి సంస్థ కంచె, మరోవైపు అటవీ శాఖ పరిమితులు, ఇతర వైపులా భూముల అడ్డంకులు ఉండటంతో గ్రామస్తులు అభివృద్ధికి దూరమవుతూ, జీవనోపాధి విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్నట్లు వివరించారు. వారి బాధలు విన్న తర్వాత కేవలం వార్త రాసి వెళ్లిపోవడం కాకుండా, వారికి అండగా నిలవాలనే నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.



70 కుటుంబాలకు 120 గజాల చొప్పున స్థలాలు..

అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో రామవరం ప్రాంతంలో సుమారు రూ.10 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని గిరిజన కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావడంలో కృషి చేసినట్లు ఉదయ్ కుమార్ వివరించారు. దాదాపు 70 మంది గిరిజనులకు ఒక్కొక్కరికి 120 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లభించిందని, అక్కడ వారు నివాసాలు నిర్మించుకుని జీవనం సాగించేలా సహకారం అందించినట్లు తెలిపారు. ఈ ప్రయత్నంలో అధికారుల సహకారం, ప్రజాప్రతినిధుల మద్దతు కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. సమాజంలో సమస్యలను గుర్తించడం మాత్రమే కాదు.. వాటి పరిష్కారం కోసం తన వంతు బాధ్యతగా నిలబడినప్పుడే జర్నలిజానికి, సేవకు నిజమైన అర్థం చేకూరుతుందనే భావనకు ఇమంది ఉదయ్ కుమార్ సేవా ప్రయాణం ఒక ఉదాహరణగా నిలుస్తోంది





ఉదయ్.. పేదల మదిలో బడా బాయ్

సామాజిక దృక్పథం .. సమస్యల పట్ల స్పందించే గుణం..పోరాడే స్వభావం

- జర్నలిజం.. వ్యాపారం... రాజకీయం
- బహుముఖ పాత్రాభినయం
- ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీలేని పయనం
- అన్యాయాలపై పోరాడే నైజం.. నరనరానా సేవా భావం
- సంపాదనలో కొంత భాగం సామాజిక సేవ కోసం
- తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం
- జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం
- క్రీడాభివృద్ధికి ప్రోత్సాహం
- బ్యాలెట్ ఫోరులో తాను సైతం

ప్రజల మనిషిగా "ఇమంది ఉదయ్" జీవన ప్రస్థానం

సామాజిక దృక్పథం.. దేన్నైనా.. సాధించాలనే నైజం... ప్రజా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే "సేవా భావం". పాత్రికేయునిగా వ్యాపారవేత్తగా రాజకీయ నేతగా బహుముఖ పాత్రను పోషిస్తున్న అరుదైన వ్యక్తిగా... జనం మధ్యలో చెరగని ముద్ర వేసుకున్న ఇమంది ఉదయ్ కుమార్ పై భద్రాద్రి న్యూస్ ప్రత్యేక కథనం.. పత్రికా రంగంలో సుదీర్ఘమైన అనుభవం ఉన్న ఉదయ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పల్లెల్లో పయనిస్తున్న సందర్భంగా ప్రజా సేవపై దృష్టి పెట్టారు. ఓవైపు పాత్రికేయుగా తన పంథు బాధ్యతాయుతమైన పాత్రను పోషిస్తూనే మరోవైపు సేవా కార్యక్రమాలను చేస్తూ పోతూ ప్రజల మది లో ఓ ప్రత్యేక మైన స్థానాన్ని పొందిన ఆయన రాజకీయ నాయకునిగా కూడా ఒక అరుదైన పాత్రను పోషి తున్నారు. అలాంటి ఆయన జీవన పయ నంపై పూర్తి వివరాలతో..

భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్

సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలవాలనే సంకల్పంతో ఇమంది ఉదయ్ కుమార్ స్థాపించిన ఉషోదయ చారిటబుల్ ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాల ద్వారా తనదైన గుర్తింపు పొందుతోంది. సేవా కార్యక్రమాలు చేయాలనే ఆలోచన నినీ నటుడు చిరంజీవి స్ఫూర్తితో కలిగిందని,ఆ ఆలోచనకు కార్యరూపం ఇచ్చి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. డబ్బు సంపాదిం చిన తర్వాత సేవ చేయాలనే ఆలోచన కాకుండా, ఉన్నదాంట్లోనే ఇతరులకు సహాయం చేయాలనే సంకల్పంతో సేవా ప్రయాణాన్ని ప్రారంభించినట్లు ఆయన వివరించారు.

అనాథ పిల్లలతో గృహప్రవేశం..

2009లో తన ఇంటి గృహప్రవేశ వేడుకను వినూత్నంగా నిర్వహించినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. సాధారణంగా గృహప్రవేశ వేడుకలు నిర్వహించే విధానానికి భిన్నంగా అనాథ పిల్లలు, వికలాంగులను ఆహ్వానించి వారితో కలిసి గృహప్రవేశం చేశానన్నారు. మదర్ థెరిసా జన్మదినం సందర్భంగా ముహూర్తాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. పిల్లలు ఆడుకునే రంగరంగుల బంతిలా తన ఇల్లు ఉండాలనే భావనతో వారి మధ్య ఈ వేడుక జరుపుకున్నానని, ఇతరులు ఏమనుకున్నా మంచి పనులు చేయడంలో వెనుకడుగు వేయకూడదని తెలిపారు.







5 వేల మందికి రక్తదానం..

సాధారణంగా రూ.50నుంచి రూ.100 వరకు ఖర్చయ్యే రక్తవర్గ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహించినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు.పరీక్షలు చేయించుకున్న వారి వివరాలను నమోదు చేసి ఉచిత రక్తవర్గ గుర్తింపు కార్డులను అందించామన్నారు.ఇప్పటివరకు సుమారు 5 వేల మందికి ఈ సేవలను అందించగలిగామని, అత్యవసర సమయాల్లో వారికి, వారి కుటుంబ సభ్యులకు రక్తం అందుబాటులో ఉండేలా సహకారం అందించేందుకు ఈ వివరాలు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.







ఉచిత బ్లడ్ బ్యాంక్ నిర్ధారణ శిబిరాలు

ప్రతి ఒక్కరూ తమ రక్తవర్గాన్ని ముందుగానే తెలుసుకోవడం ఎంతో అవ సరమని ఉదయ్ కుమార్ సూచించారు. ప్రమాదాలు,అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైనప్పుడు రక్తవర్గం తెలియక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముం దని పేర్కొన్నారు. ముఖ్యంగా ఓ నెగటివ్, బి నెగటివ్ వంటి అరుదైన రక్తవర్గాల విషయంలో ముందస్తు అవగాహన ఎంతో కీలకమని తెలిపారు. ఈ ఆలోచనతో కళా శాలలు,ప్రధాన కూడళ్లు,వివిధ కేంద్రాల్లో ఉచిత రక్తవర్గ నిర్ధారణ శిబిరాలను నిర్వ హించినట్లు వివరించారు.









ఆదాయంలో 25 శాతం సేవకు..

తన ఆదాయంలో 25 శాతాన్ని సేవా కార్యక్రమాలకు కేటా యించడం ప్రారంభించానని ఉదయ్ కుమార్ తెలిపారు. ప్రారంభ రోజుల్లో రూ.5 వేల ఆదాయం వచ్చినప్పుడు అందులో సుమారు రూ.1,500 సేవా కార్యక్రమాలకు వినియోగించేవాడి నని పేర్కొన్నారు. సేవ చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తే అవకాశాలు కూడా కలిసివస్తాయని తన అనుభవం చెబుతోంద న్నారు. సామాజంలో కనీసం పది మందికి మార్గదర్శకంగా నిలవా లనే ఆలోచనతో ట్రస్ట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. తొలినాళ్లలో ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, బ్రెడ్ పంపిణీతో సేవా కార్యక్రమాలు మొదలయ్యాయని గుర్తుచేశారు.







నేవా భావనతో మరిన్ని కార్యక మాలు..

రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, అత్యవసర సమయా ల్లో అవసరమైన వారికి రక్తం అందేలా సహకరించడం ఉషోదయ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఉదయ్ కుమార్ తెలిపారు.ఒక్కోరోజు పది మందికి రక్తదానం చేసే అవకాశం కల్పించేలా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లిన సందర్భాలు ఉన్నాయని వివరించారు. సేవ చేయ డానికి సంపద ఒక్కటే ప్రమాణం కాదని, మనకు ఉన్న స్థితిలోనే ఇతరు లకు సహాయం చేయాలనే మనసుంటే ఎన్నో మంచి పనులు చేయవచ్చని ఆయనస్పష్టం చేశారు.ఉషోదయ చారి టబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగి స్తామని ఆకాంక్షించారు.









జర్నలిస్టుగా.. సంఘ నాయకుడిగా..
హక్కుల కోసం పోరాటం

జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటమే నైజం..

యూనియన్ నాయకత్వంలో ప్రత్యేక ముద్ర!

వృత్తి జర్నలిజం నుంచి సంఘ నాయకత్వం వరకు..

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 2004 నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఇమంది ఉదయ్ కుమార్, పేద ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు జర్నలిస్టు వృత్తి ద్వారా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో 2004-2005 ప్రాంతంలో జర్నలిజం లోకి అడుగుపెట్టారు. గుంటూరు కేంద్రంగా వెలువడిన ఆంధ్ర టుడే దినపత్రికతో తన జర్నలిస్టు ప్రస్థానాన్ని ప్రారంభించి, అనంతరం రక్షణ, ఆంధ్రప్రభ, వార్త, వెలుగు, విజయక్రాంతి, ప్రజాపక్షం వంటి పత్రికల్లో పని చేశారు. అలాగే స్టూడియో ఎన్, జీ24 గంటలు వంటి టెలివిజన్ ఛానళ్లలోనూ తన పాత్రను పోషించారు. జర్నలిస్టుగా వృత్తిని కొనసాగిస్తూనే జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ-IJU)లో కీలకంగా వ్యవహరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనియన్ తొలి కార్యవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాలుగేళ్ల పాటు బాధ్యతలు నిర్వహించి సంఘ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు. 2021లో భద్రాచలంలో నిర్వహించిన TUWJ-IJU మహాసభల సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించానే పట్టుదలతో ముందుకు సాగి, ఎన్నికల్లో విజయం సాధించి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. సంఘంలో అంతర్గత పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ఎన్నికల ప్రక్రియ ద్వారా నాయకత్వాన్ని పొందడం ఆయన సంఘటనా నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో ఏ జర్నలిస్టుకు ఆపద వచ్చినా, సమస్య ఎదురైనా సంఘ సభ్యులతో కలిసి లేదా వ్యక్తిగతంగా ముందుండి పరిష్కారానికి కృషి చేయడం ఆయన నాయకత్వ శైలిగా నిలిచింది. అక్రిడిటేషన్ సమస్యలు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, జర్నలిస్టులపై దాడులు, పోలీసు కేసులు వంటి అంశాలపై నిరంతరం పోరాటం సాగించారు. జర్నలిస్టులపై దాడులు, కేసులు, బెదిరింపులు, ఇతర ఒత్తిళ్లు ఎదురైన సందర్భాల్లో జర్నలిస్టుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడడం, సమస్య ఏదైనా వెనుకడుగు వేయకుండా పరిష్కార మార్గం కోసం ప్రయత్నించడం ఇమంది ఉదయ్ కుమార్ జర్నలిస్టు సంఘ నాయకత్వంలో ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.



















బీజేపీలోనూ క్రియాశీల పాత్ర





తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ రంగంలోనూ తనదైన పాత్ర పోషించిన ఇమంది ఉదయ్ కుమార్, అనూహ్య పరిణామాల మధ్య భారతీయ జనతా పార్టీలో చేరినట్లు తెలిపారు. హైదరాబాద్ లో కేంద్ర నాయకుడు కిషన్ రెడ్డి చేతుల మీదుగా బీజేపీలో చేరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో పార్టీ కార్యకలాపాల్లో సుమారు మూడు సంవత్సరాల పాటు క్రియాశీలంగా పనిచేసినట్లు వివరించారు. బీజేపీలో చేరిన అనంతరం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం లభించిందని, దానిని తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

- కిషన్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లో పార్టీలో చేరిక
- ఉమ్మడి ఖమ్మం జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా బాధ్యతలు
- తిరంగా యాత్ర, గోదావరి హారతి, సింగరేణి పర్యటనల్లో కీలక భాగస్వామ్యం

పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యం

పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యం..

బీజేపీ నిర్వహించిన తిరంగా యాత్ర, గోదావరి హారతి వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తూ ముందుకు సాగినట్లు పేర్కొన్నారు. కిషన్ రెడ్డి సింగరేణి గనుల ప్రాంతానికి వచ్చిన సందర్భంలో పర్యటన ఏర్పాట్లు, కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించినట్లు వివరించారు. అదేవిధంగా బండారు దత్తాత్రేయకు అనుబంధంగా, ఆయన నాయకత్వం పట్ల అభిమానంతో కొత్తగూడెం ప్రాంతంలో పార్టీ కార్యక్రమాల్లో పనిచేసినట్లు తెలిపారు. జాతీయ నాయకుడు మురళీధర్ రావు గారు గోదావరి హారతి కార్యక్రమానికి సంబంధించిన కమిటీ బృందంలో తనకు అవకాశం కల్పించడం కూడా రాజకీయ ప్రయాణంలో గుర్తుండిపోయే అంశమని పేర్కొన్నారు.

బాధ్యతలతో రాజకీయ ప్రస్థానం

పార్టీ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ కార్యకలాపాల విస్తరణకు తన వంతు కృషి చేసినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. రాజకీయాల్లోనూ, సామాజిక కార్యక్రమాల్లోనూ అవకాశాలు అనుకోకుండా వచ్చినప్పటికీ, వాటిని బాధ్యతగా స్వీకరించి ప్రజలకు, పార్టీకి తన వంతు సేవ అందించాలనే భావనతో పనిచేసినట్లు వివరించారు.





జాతీయ క్రీడ హాకీకి ప్రోత్సాహం





క్రీడల పట్ల చిన్ననాటి నుంచే మక్కువ కలిగిన ఇమంది ఉదయ్ కుమార్, ఆ అభిరుచిని తన కుటుంబానికే పరిమితం చేయకుండా జిల్లాలో హాకీ క్రీడాభివృద్ధికి తోడ్పడాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. జాతీయ క్రీడగా గుర్తింపు పొందిన హాకీ మరుగున పడకుండా భావితరాలకు పరిచయం చేయాలనే ఆలోచనతో తన కుమారుడు ఇమంది గణేష్‌ను హాకీ క్రీడ వైపు ప్రోత్సహించి, శిక్షణ ఇప్పించారు. ఆ ప్రోత్సాహంతో గణేష్ సీనియర్ హాకీ క్రీడాకారుడిగా ఎదిగి ఆరు జాతీయ స్థాయి పోటీలకు పైగా పాల్గొనడంతో పాటు కాకతీయ విశ్వవిద్యాలయం సీనియర్ హాకీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు.

- జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇమంది ఉదయ్ కుమార్
- తన కుమారుడిని హాకీ క్రీడాకారుడిగా తీర్చిదిద్దుతూ..
- జిల్లాలో క్రీడాభివృద్ధికి అండగా నిలుస్తున్న సేవా మనసు

క్రికెట్‌లోనూ ఉషోదయ రైజర్స్ ఏర్పాటు





2018లో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌ను కొత్తగూడెంలో నిర్వహించేందుకు ఇమంది ఉదయ్ కుమార్ కీలకంగా కృషి చేశారు. ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో తెలంగాణలోని వివిధ జిల్లాల జట్లు పాల్గొన్నాయి. అర్జున అవార్డు గ్రహీత, ట్రిపుల్ ఒలింపియన్ ముఖేష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీల్లో కొత్తగూడెం జట్టు హైదరాబాద్ జట్టుతో తలపడి విజయం సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జిల్లా హాకీ చరిత్రలో విశేషంగా నిలిచింది. విజేత కొత్తగూడెం జట్టును ముఖేష్ కుమార్ అభినందించడం క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ క్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఇమంది ఉదయ్ కుమార్, జిల్లాలో హాకీ క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు, ప్రోత్సాహం కల్పించేందుకు అసోసియేషన్ సభ్యులు, కోచ్‌లతో కలిసి కృషి చేస్తున్నారు. చిన్నారులు, యువత హాకీపై ఆసక్తి పెంచుకోవడంతో పాటు క్రీడా రంగంలో రాణించేలా సహకారం అందిస్తున్నారు. తన కుమారుడి క్రీడా ప్రయాణానికి ప్రోత్సాహం అందించడమే కాకుండా, జిల్లా యువతకు హాకీ ద్వారా మంచి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతూ క్రీడాభివృద్ధికి తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.

భద్రాద్రి న్యూస్ Bhadradri News
www.bhadradrinews.com
Bhadradrinews Telugu Daily
తెలుగు దినపత్రిక
ఆదివారం
నవంబర్-22-2026





సామాన్యుడి గొంతుకగా.. ఎన్నికల బరిలో..

2023 కొత్తగూడెం అసెంబ్లీ ఎన్నికల్లో ఇమంది ఉదయ్ కుమార్ వినూత్న ప్రచారం



22 ఏళ్ల జర్నలిజం ప్రస్థానంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సామాజిక సేవా కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసుకున్న ఇమంది ఉదయ్ కుమార్, పాలకులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని భావించిన సందర్భాల్లో ప్రజల తరఫున ప్రశ్నించేందుకు రాజకీయ రంగంలోనూ అడుగుపెట్టారు. సమస్యలపై కేవలం విమర్శలు చేయడమే కాకుండా, సామాన్యుడిగా ఎన్నికల బరిలో నిలిచి పాలకులను ప్రశ్నించాలనే సంకల్పంతో 2023 శాసనసభ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు.

- భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్

దశాబ్దాలుగా కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, అభివృద్ధి పేరుతో ప్రచారం చేస్తున్న పాలకుల వాస్తవాలను ప్రజల ముందుంచాలనే లక్ష్యంతో ఎన్నికల ప్రచారాన్ని సాగించారు. ఆజాద్ అధికార్ సేన పార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయన, ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా తనదైన ప్రచార శైలిని అవలంబించారు. ఆటో ప్రచారాలు, వీధి ప్రదర్శనలు, ఎల్ఈడీ తెరల ద్వారా ప్రచారం, కరపత్రాల పంపిణీ, పాటల రూపంలో తన సేవా కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. కోట్లాది రూపాయల ఎన్నికల ప్రచార ఖర్చుల మధ్య సామాన్యుడి ఆలోచన, సంకల్పం, ప్రజల మద్దతుతోనూ ఎన్నికల్లో తన ఉనికిని చాటవచ్చని నిరూపించే ప్రయత్నం చేశారు.

రూ.10 రూపాయల నాణేలతో నామినేషన్ వేయడం ప్రత్యేకం

రోబో గుర్తుతో ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు







సామాన్యుడి రాజకీయ ప్రయాణానికి ఒక సందేశం!

ఎన్నికల్లో గెలుపు కోసం భారీగా డబ్బు ఖర్చు చేయాల్సిందే అన్న భావనకు భిన్నంగా, సామాన్యుడు సైతం ప్రజా సమస్యలపై అవగాహనతో, పట్టుదలతో ఎన్నికల్లో పోటీ చేయవచ్చనే సందేశాన్ని అందించాలనే ఉద్దేశంతో తాను బరిలో నిలిచినట్లు ఉదయ్ కుమార్ తన ప్రయాణాన్ని వివరిస్తున్నారు. గెలుపోటములను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలవడం, ప్రయత్నాన్ని ఆపకుండా ముందుకు సాగడం తన ఎన్నికల ప్రయాణం వెనుక ప్రధాన ఉద్దేశమని పేర్కొంటున్నారు. తన సామాజిక సేవా కార్యక్రమాలు, జర్నలిజంలో అనుభవం, ప్రజలతో ఏర్పడిన అనుబంధం ఆధారంగా రాజకీయాల్లోనూ తనదైన స్థానం సంపాదించుకోవాలనే ప్రయత్నం చేసిన ఇమంది ఉదయ్ కుమార్, భవిష్యత్తులో ఏ రాజకీయ వేదికను ఎంచుకుంటారనే అంశం కొత్తగూడెం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా నిలుస్తోంది.









వినూత్న నిరసన!

ఎన్నికల సమయంలో రూ.10 నాణేలు చెల్లవన్న అపోహలను ప్రశ్నిస్తూ, ఆ నాణేలతోనే రూ.10 వేల మొత్తాన్ని సమకూర్చుకుని నామినేషన్ దాఖలు చేయడానికి ప్రయత్నించడం ఆయన ప్రచారంలో అత్యంత చర్చనీయాంశంగా నిలిచింది. రూ.10 నాణేలు చెల్లవని ఎవరైనా చెబితే దానికి రాతపూర్వక ఆధారం ఇవ్వాలని ఎన్నికల అధికారులను ప్రశ్నిస్తూ, నాణేలను స్వీకరించేలా తన వాదనను వినిపించారు. చివరకు రూ.10 నాణేలతో నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన చెల్లింపులు చేపట్టడం ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది.

చెంగపొంగు సైదులు (ఎడిటర్), భద్రాద్రి న్యూస్ తెలుగు దినపత్రిక 63023 29046